**సంసార జీవితానికి ప్రధానమైన చతుర్విధ పురుషార్థాలలో తృతీయాన్ని సాధించలేని పురుషుడు పురుషోత్తముడైనా ఏం చేస్తాం ?**




"ఇంతకీ దాని అదృష్టం. ఎవరు చెప్పినా, అతనంత భర్తుడు లేడంటున్నారు. శివపూజలో పడితే అన్న పానాదులే మర్చిపోతాడట. అయితే వయస్సు కొంచెం ఎక్కువే అనుకోండి. ముప్పయి అయిదేళ్ళుంటాయి. అతని దూరపు బంధువు ఒకాయన పట్టుబట్టి ఈ పెళ్ళి చేయిస్తున్నాడు. తల్లిదండ్రులెవరూ లేరీ అబ్బాయికి. ఇంట్లో స్వయంపాకమేనట," అంటూ అమ్మ వచ్చిన అమ్మలక్కలందరితో సంతోషంగా మాట్లాడుతూ వుంది.


నాకు పదహారవ ఏటనే పెళ్ళి కావలసింది. కాని నేను పట్టుబట్టి మరో రెండేళ్ళు చదువుకున్నాను. నాకు తెలుగులో ప్రత్యేకాసక్తి ఉండటంచేత, మా తెలుగు టీచరు నాపై బాగా శ్రద్ధతీసుకుని ప్రోత్సహించింది. తత్ఫలితంగా, తెలుగులో అనేక గ్రంథాలు చదివేను. వాటిలో శృంగారానికి సంబంధించినవి నాకెంతో నచ్చేవి. వాటి ఎన్నిసార్లు చదివినా తనివితీరేది కాదు. పర్యవసానంగా, నా భావనాశక్తి బాగా అభివృద్ధి చెందింది. శృంగార ప్రబంధాలలోని నాయికలుగా నన్ను నేనే చిత్రించుకొంటూ. రకరకాల ప్రణయ సన్నివేశాలు అల్లి, వాటిని కాగితంమీద వ్రాసి. అప్పుడప్పుడు చవుదుకొంటూ ఉండేదాని. కాని, మధ్యమధ్య, సిగ్గు. భయం కలిగి ఆ కాగితాలను చింపివేసేదాన్ని. అయినా, ఆ మధుర స్మృతులు నా తలలో రేకెత్తడం మానేవికావు.

త్వరలో నా పెళ్ళి జరిగిపోయింది. శోభనపు రాత్రి నన్ను గదిలోకి పంపించారు. కాని గడపదాటగానే, నాకెక్కడిలేని సిగ్గు ముంచెత్తుకు వచ్చింది. హఠాత్తుగా శృంగార ప్రబంధాలలోని నాయికగా మారిపోయాను. ఇన్నాళ్ళూ పుస్తకాల్లో చదివి, ఊహించినదంతా స్వానుభవంలోకి రాబోతుందని తోచగానే. ఉన్న చోటునుంచి కదల్లేకపోయాను. కాని, నన్ను చూసి, ఆయనే కుర్చీల్లోంచి లేచి, నా దగ్గరకు వచ్చేశారు. దానితో నా గుండె ఎందుకో భయంతో కొట్టుకోవడం ప్రారంభించింది. నుదిటిమీద చిరుచెమటలు పోశాయి.

"రా, లలితా. వచ్చి అలా. ఆ కుర్చీమీద కూర్చో" అంటూ ఆయన రెండు కుర్చీలు ముందుకులాగి, ఒకదానిమీద తాను కూర్చున్నారు. నా చేతిని పట్టుకొని తీసుకువెళ్ళి కూర్చోబెట్టనందుకు నాకు కొంచెం ఆశాభంగం కలిగినమాట వాస్తవమే. కాని భర్తతోటి ప్రథమ సమాగంలో కన్యకు సహజంగా కలిగే లజ్జ కారణంగా, ఆయన

నన్ను తాకక. దూరంగా వుండటంతో నా మనస్సు కొద్దిగా కుదుటపడ్డది. మెల్లిగా వెళ్ళి కుర్చీమీద కూర్చున్నాను. ఇంతలో ఆయిన మాట్లాడటం ప్రారంభించారు.

"చూడు, లలితా ,ఈ నాటితో మొద లయిన మన సంసారాన్ని ఇద్దరం అనేక సంవత్సరాలు మొయ్యాలి. అందుకు నా మన స్తత్వాన్ని నువ్వు ముందే అర్థం చేసు కుంటే మంచిది.మనముందే ఈ ప్రపంచం కేవలం మిథ్య. దీన్నుంచి బయటపడా లంటే భగవంతుణ్ణి ఆరాధించడమే ముఖ్య సాధనం. మన యింటి ఆ రా ధ్య దై వం పరమ శివుడు. ఆయన్ను మనం ప్రతి రోజూ పూజిస్తాం. ఇంతేకాక, ముక్తి మార్గాన్ని సూచించే గ్రంథాలను మనం



శ్రీ సత్యనారాయణ ట్రేడర్స్
పెద్దవడ్లపూడి (పోస్టు)
గుంటూరుజిల్లా–522302 (A. P.)
గెల్చుకోండి: 10000/-లు
1 కూపను రూ. 1/-

| అ | | | | |

గడిలోని చిత్రం పేరు కరెక్టుగా వ్రాసి క్రాస్ చేయని I.P.O. గాని M.O. రశీదు గాని జతపర్చి ఫలితములకు 0–45 పై. స్టాంపులు పంపండి. ముగింపు : 30-9-77.
ఫలితం : 7-10-77 జ్యోతి డైలీ.

తెల్లమచ్చలు
మా ఆయుర్వేదిక్ మందు 8 రోజులు ఉపయోగించగానే, తెల్ల మచ్చలు రంగు మారి మరి కొద్ది రోజులలో స్వభావసిద్ధమైన చర్మపు రంగుగా మారును. ఒకసారి ఉపయోగించి అది ఎట్లు పని చేయునో చూడండి. పై పూతకు మందు రు. 10/–లు. లోపలకు తీసుకొనుటకు రు. 10/–లు. / Address:—
Samaj Kalyan(R.L.-18)
P. O. Katri Sarai (Gaya).




SPRINGFIELD AGENCIES (Regd.)
E-32 FATEH NAGAR NEW DELHI-110018

ORDER FORM — POST TODAY
The Manager JG—14
Springfield Agencies (Regd.), New Delhi-110018
Dear Sir,
Please send me One Springfield Supershot-77 Air Rifle on Rs. 20 - per month instalment alongwith all the documents for possession. As per your instalment system, I agree to pay the instalments regularly.
NAME.............................. AGE......YEARS
ADDRESS..............................
P.O............... PIN DIST.........
OCCUPATION............... SIGN...............
FILL THIS FORM IN ENGLISH IN BLOCK LETTERS
DO NOT SEND ANY ADVANCE WITH THIS ORDER

ఎక్కువగా చదవాలి. విరామం ఉన్నప్పుడెల్లా దేవాలయాలకు, హరికథా కాలక్షేపాలకు, భజనలకు వెళ్తూ ఉండాలి. అలా చేయడంవల్ల మన మనస్సు సర్వవేళలా భగవంతునిమీదే లగ్నమయి ఉంటుంది కాని, విషయ వాంఛల మీదకు పోదు. అంటే మనో నైర్మల్యం ఏర్పడుతుందన్న మాట. భగవంతుణ్ణి నిర్మలమైన భక్తితో ధ్యానిస్తే తప్ప మనకు ముక్తి సాధ్యం కాదు. అర్థమయిందా లలితా?"

తలైతే ఊపేను కాని ఆయన మాటల్లోని అంతరార్థం ఏమిటో అంతుబట్టలేదు. అటుపైన, ఆయన - పురాణాల్లో, ప్రత్యేకించి శివపురాణంలో నాకెంతవరకు ప్రవేశముందో తెలుసుకోవడానికి అనేక ప్రశ్నలు వేశారు.

ఇంతలో ఆయనకు ఆవలింతలు వచ్చాయి.

"చాల ప్రొద్దుపోయింది. ఇక పడుకొందాం" అని ఆయన మంచం మీద ఒరిగారు. నేను రెండవ మంచం మీద మేను వాల్చాను.

మరునాడు ప్రొద్దున్నే మేము మా యింటికి వెళ్ళిపోయి, శివపూజ చేసుకొని, భోజనం చేశాము. మధ్యాహ్నం ఆయన కొట్టుకు వెళ్ళిపోయారు.

ప్రతి దినం, ఆయన ఉదయం అయిదు గంటలకే లేచి స్నానంచేసి పూజ చేసుకుంటారు. ఈ లోగా, నౌకరు బజారుకు వెళ్ళి కాయగూరలు వగైరాలు తెచ్చి పడేస్తాడు. నా భర్త వాడితో ఎనిమిది గంటలకు కొట్టుకు వెళ్ళిపోతారు. మళ్ళీ ఒంటి గంటకు ఇంటికి వచ్చి, భోజనం చేసి, మూడు గంటలకు కొట్టుకు వెళ్తారు. తిరిగి రాత్రి తొమ్మిదిన్నరకు ఇంటికి చేరి, స్నానంచేసి, భోజనం ముగిస్తారు. తరువాత శివునిమీద స్తోత్రాలు చదివి వాటిలోని సారాంశాన్ని నాకు బోధించి నిద్రపోతారు.

ఇలా రోజులు, వారాలు, నెలలు దొర్లిపోయి, సంవత్సరంకూడా దాటిపోయింది. అమ్మ "మనుమణ్ణి ఎప్పుడు ఎత్తుకుంటానే?" అంటూ గోల చేయడం మొదలు పెట్టింది. ఆమెకు ఏం సమాధానం చెప్పాలో తెలియక మౌనం వహించేదాన్ని.

ఒక రోజు పొయ్యి మీద కూర ఎక్కించి ఆలోచనలో పడ్డాను. ఇంతవరకూ ఆయన నన్ను స్త్రీగా ముట్టనేలేదు. పాపం, అమ్మకు ఈ సంగతేమి తెలుసు? కూతురి బిడ్డకోసం ఆమె పెళ్ళినాటి రాత్రి నుంచే తహతహలాడుతూ వుంది.... హఠాత్తుగా, ఆ నాటి రాత్రి ఆయన నాకిచ్చిన ఉపన్యాసం గుర్తుకొచ్చింది. ఓహో, దాని అర్థం ఇదా? కాని దాంపత్య జీవితం మీద

కొత్త పుస్తకాలు

నేడే మీ ప్రతులకు వ్రాయండి

| | |
|---|---|
| రెండు నేత్రాలు | రు. 12/- |
| తీపి గుర్తులు | రు. 12/- |
| అమృతంలో విషబిందువులు | రు. 12/- |

చిరునామా : పోస్టు అదనం.

Yellanki Sudershan, C/o Pippai Hanumanulu,
Kirana merchant, JAGTIAL-505327.

ఇదిగో.......చందు గ్రూప్

లక్షలు గెలిచిపెట్టి మీ ఆదా చేసిన సొమ్ము
తిరిగి చెల్లించే అద్వితీయ పథకం!

గెలవండి!

రు. 3,00,000 × 1 – 3,00,000
రు. 1,00,000 × 3 – 3,00,000
రు. 50,000 × 1 – 50,000
రు. 25,000 × 2 – 50,000
రు. 20,000 × 2 – 40,000

ఇంకా ఎన్నో వేలబహుమతులు ఎన్నెన్నో లక్షలరూపాయలలో మీరు గెలిచితీరాలి!
ఒకసారి మాత్రమే కాదు, ఎన్నిసార్లయిన గెలవగలరు.
ఏ బహుమతి రానివారికి రు. 200 స్పెషలు బోనసు అదనం! బ్యాంకు గ్యారంటీ సౌకర్యము కలదు. చేరిన వెంటనే 16" హ్యాండు బ్యాగు ఉచితము!
ఈ రోజే మొదటి వాయిదా రు. 23 చెల్లించి మీ సభ్యత్వం రిజర్వు చేసుకొనండి!
పూర్తి వివరములకు మాకు వ్రాయండి.
* త్వరలో డ్రా తేదీ, స్థలము ప్రకటింపబడును.

NAIDU SAVINGS PRIVATE LTD

మీ ప్రాంతీయ పొదుపు సంస్థ

నాయుడు సేవింగ్స [ప్రై] లిమిటెడ్.,

మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-530001.

ఆకర్షణీయమైన కమీషనులపై ఏజన్సీలు కోరబడుచున్నవి. ఇది ఒక ప్రకటన మాత్రమే.

ఆయనకు ఈ విరక్తి ఎందుకు కలిగివుంటుంది? భక్తులైన వారందరూ తమ సంసార సుఖాలను త్యజించి వేసుకుంటున్నారా? ఒకవేళ ఈయనకు శారీరక దుర్బలత వుండి, దాన్ని ఈ విపరీతపు భక్తి అనే మిషతో కప్పిపుచ్చుకుంటున్నారేమో!

ఇటువంటి ఆలోచనలు నా మనస్సుకు ఎంతో కష్టం కలిగించేవి. వీటినుంచి బయటపడటానికి నాకు ఒకే మార్గం కనిపించింది. ఆయనలాగే నేనూ భక్తిని బాగా అలవరచుకోవాలి. ఈ నిశ్చయానికి వచ్చిన తర్వాత భక్తిరస గ్రంథాలను ఏకదీక్షతో పఠించడం ప్రారంభించాను. లోగడ దేవాలయాలకు అప్పుడప్పుడు వెళ్తూ ఉండేదాన్ని. ఇప్పుడు ప్రతిరోజూ వెళ్ళటంమొదలు పెట్టేను. హరికథలు, భజనలు ఎక్కడ జరుగుతే అక్కడకు హాజరవుతూ ఉన్నాను. వేదాంత భక్తి విషయాల గురించి, తోటి స్త్రీలకు ఏ సందేహం వచ్చినా, నన్నడుగవలసిందే! మా వారు ఇదంతా గమనించి, "ఏం లలితా భక్తిలో నన్నుకూడా మించిపోతున్నావే!" అంటూ నవ్వెంతో మెచ్చుకున్నారు. క్రమేపి నా మనస్సు కుదుటపడ్డది. విశ్రాంతగా కాలం వెళ్ళబుచ్చుతున్నాను.

ఒక రోజు ముందు గదిలో, చాప పరచుకొని, రెండు పళ్ళేలనిండా పువ్వులు తెచ్చుకొని దండలు కడుతూ కూర్చున్నాను. ఆ మరునాడే మా ఇంట్లో శివపూజ ఉంది.

సమయం ఏడు గంటలవుతుంది. ఆకాశంలో మబ్బులు దట్టంగా పట్టడంచేత బాగా చీకటిగా ఉంది. గాలి బాగా వీస్తోంది. ఇంతలో మావారి స్నేహితుడు (ఒక యువకుడు) రెండు బుట్టలనిండా పూజా ద్రవ్యాలు, కాయగూరలు పట్టుకొని లోపలకు వచ్చాడు.

"ప్రకాశంగారు వీటిని ఇంట్లో ఇచ్చి రమ్మన్నారండి," అంటూ అతను వాటిని ఒక మూల వుంచాడు. ఇతను అప్పుడప్పుడు మా వారితో కూడా ఇంటికి వచ్చి భోజనం చేస్తూ వుంటాడు. ఏరోజయినా, నౌకరు పనిలోకి రాకపోతే, ఇతనే మాకు బజారుపని చేసిపెట్టేవాడు. ఏదో ఆఫీసులో గుమాస్తాగా పనిచేస్తున్నాడు.

ఇంతలో ఉరుములు, మెరుపులతో పెద్ద గాలి వాన ప్రారంభమయింది. అది గమనించి, అతను ఇక నేను వెళ్ళేదెట్లా? పోనీలెండి, ఈ పూట ఇక్కడే ఉండిపోయి, మీ ఇంట్లోనే భోజనం చేస్తాను"అన్నాడు. చిరునవ్వు నవ్వుతూ. అలాగే చెయ్యండి' అన్నాను.

"సరే, ఊరికే ఉండి మాత్రం ఏం

చేస్తాను? ఈ వర్షం ఎప్పుడు వెలుస్తుందో ఏమో? నేనుకూడా దండలు కడతాను." అంటూ నాకు కొంచెం దూరంలో, చాప అంచున కూర్చొని, ఒక పళ్ళాన్ని దగ్గరకు లాక్కున్నాడు.

మా వారికి ఎంత స్నేహితుడైనా, నేను ఇంట్లో ఏకాంతంగావున్న సమయంలో, అతను నాకు అలా ఎదురుగా కూర్చోవడంతో నాకు కొంచెం బిడియం వేసింది. కాని పైకి ఏమి అనలేక, కొంచెం వెనక్కి జరిగి, పైట సరిగ్గా కప్పుకొని, తల దించుకొని పువ్వులు గ్రుచ్చుతున్నాను. అతను బజారులో ధరల సంగతి, తదితర విషయాలు మాట్లాడుతూ ఉన్నాడు. వచ్చినవాడు మాట్లాడకుండా కూర్చోకూడదూ, అని కొంచెం చిరాకుపడుతూ లోపలికి వెళ్ళిపోవడానికి నిశ్చయించుకొని ఆదుర్దాగా తరుణంకోసం ఎదురు చూస్తున్నాను. ఇంతలో హఠాత్తుగా కరెంటు పోయింది. గది అంతా గాఢాంధకారం; లోపలికి వెళ్ళి దీపం వెలిగించాలి; ఇక అతన్నుంచి దూరంగా తొలగటానికి మంచి అదను దొరికిందని సంతోషిస్తూ "లాంతరు వెలిగించి తెస్తాను" అంటూ చటుక్కున లేచి నిలబడ్డాను. అదే సమయంలో "అరెరే లైట్లు పోయాయే" అంటూ అతనుకూడా లేచి నిలబడ్డాడు. అక్కడనుంచి త్వరగా లోనికి వెళ్ళిపోవాలన్న హడావిడిలో నేను పళ్ళెంమీద కాలువేసి ముందుకు అతని మీద ప్రమాదవశాత్తు పడిపోయాను. నేను క్రింద పడకుండా అతను నన్ను గట్టిగా పట్టుకున్నాడు.......

నేనీ ప్రపంచంలో మళ్ళీ వచ్చి పడేటప్పటికి, అతను తలుపు తెరుచుకొని, వర్షం భోరున కురుస్తూ ఉన్నా లెక్కచెయ్యక, గబగబా నడిచి వెళ్ళిపోయాడు. హఠాత్తుగా కలిగిన మనోవికారానికి లొంబడి మాటలద్వారా కాని, చేతలద్వారా కాని, అతన్ని వారించనందుకు అమితంగా పశ్చాత్తాపం కలిగింది. ఇక ఆ రాత్రి కరెంటు రానేలేదు. మా వారు కూడా ఇంటికి త్వరగా వచ్చెయ్యడంతో నా గుండె భయంతో వేగంగా కొట్టుకోవడం మొదలు పెట్టింది. కాని గ్రుడ్డి లాంతర్ల వెలుగులో ఆయన నా ముఖాన్ని సరిగ్గా గమనించలేకపోయారు.

మరునాడు ప్రొద్దున్న మేము శివపూజ చేసుకున్నా, నేనూహించినట్లుగానే, మా వారి స్నేహితుడు ఆ దినంగాని, మరెప్పుడూ కాని మా గడప త్రొక్కనేలేదు. నెలా పదిహేను రోజులు దాటేటప్పటికి నా పరిస్థితి గురించి నా భర్తకు కొద్దిగా అనుమానం వేసింది. "ఏ లేడీ డాక్టరు దగ్గర కయినా వెళ్ళరాదూ?" అని ఆయన సలహా ఇచ్చారు. కాని నిజం ఎన్నాళ్ళు దాగుతుంది; మూడోనెల వచ్చేటప్పటికి నా భర్త అనుమానం స్థిరపడిపోయింది. ఆ రోజు కళ్ళు తిరుగుతూ ఉండటంవల్ల వంట చెయ్యకుండా, మంచంమీద పడుకున్నాను. నన్ను చూస్తూ ఆయన గది బైట కాసేపు నిలబడి మరో గదిలోకి వెళ్ళిపోయారు. అంతేకాని నన్నొక్క పల్లెత్తు మాటకూడా అనలేదు. నేనిక ఆయన ముఖం చూడలేక, పెట్టె సర్దుకొని, అమ్మ దగ్గరకు వచ్చేశాను. కాని ఆమెకు ఏదో అనుమానం కలిగింది. నా వైపు వింతగా చూస్తూ—

"ఏమే ఇలా వచ్చావు?" అని ప్రశ్నించింది.

"ఏమీ లేదమ్మా. నాలుగు రోజులిక్కడుండి వెళ్దామని వచ్చాను."

"నాలుగు రోజుల భాగ్యానికి ఈ పెట్టే, బేడా తేవడమెందుకు?"

క్రొత్తది!
అమృతాంజన్
లిమిటెడ్‌వారి
విశిష్టమైన
ఆముదము
శుద్ధిచేసినది
వాసనలేనిది


మూడు సైజులలో లభిస్తుంది
50 మిలి
100 మిలి
200 మిలి
అమృతాంజన్ ఆముదము




డా॥ పి.వి.కె.రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ - వైద్యాచార్య, హస్త ప్రయోగం. నరముల బలహీనత, అంగము చిన్నదగుట శీఘ్రస్ఖలనము - శుక్ల నష్టము. సుఖ రోగములకు మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స, పోస్టుద్వారాకూడా చికిత్సగలదు

రావూస్ క్లినిక్,

టి. బి. రోడ్, తెనాలి. పోన్ 100.

SUVARNA

ఉచితము : ఉచితము :

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగి వివరాలు వ్రాసి ఉచితంగా ఒక పాకెట్ మందు పొందండి.

LALIT AYURVEDIC
PHARMACY (AJ)
P. o. Katrisarai (GAYA)

జోవిమ్ లోషన్

గజ్జి తామరకు పేటెంటు మందు
అన్ని షాపులలోను దొరకును

ORIENTAL CHEMICAL WORKS
RAO (INDORE)

APB/OCW/77

"ఏమిటమ్మా, అలా అడుగుతావు? బట్టలు కొంచెం ఎక్కువగా తెచ్చుకో కూడదా ఏమిటి," అంటూ లోపలికి వెళ్ళిపోయాను.

ఆ రాత్రి నాకు నిద్ర పట్టలేదు. అమ్మ దగ్గర ఈ రహస్యాన్ని ఎన్నాళ్ళు దాయగలను? ఒక వేళ నా భర్తే ఆమెను పిలిపించి, జరిగినదంతా బయటపెట్టేస్తారేమో, అప్పుడామె ఏం చేస్తుంది? నన్ను దూషిస్తుందా లేక ఎలాటి పరిస్థితులకు లొంబడి నేనా తప్పును చేశానో గ్రహించి, క్షమిస్తుందా?

ఆ మరునాడే ప్రొద్దున్నే ఆమెతో జరిగినదంతా చెప్పివేద్దామని రెండు మూడు సార్లు ప్రయత్నించాను కాని నోరు పెగిలి రాలేదు. ఇక ఆ రోజంతా నా దురదృష్టాన్ని గూర్చి తలపోస్తూ నా గదిలోనే గడిపివేశాను. ఆ రాత్రికూడా నేను నిద్రపోలేదు. కాని తెల్లవారుతూ ఉండగా ఒక నిర్ణయానికి వచ్చేశాను. ఎలా గయినా తెగించి ఆ సాయంకాలమే అమ్మతో ఆ విషయమంతా చెప్పెయ్యాలి, అంతే కాని ఈ బాధతో లోలోన కుళ్ళి కుళ్ళి చావలేను. ఏమైనా కాని.

సాయంకాలం సమీపించేసరికి నా శరీరంలో వణుకు పుట్టుకొచ్చింది. కాని ధైర్యం తెచ్చుకొని అమ్మ నా గదిలోకి ఎప్పుడు వస్తుందా సంగతంతా చెప్పేద్దామా అని బిక్కుబిక్కుమంటూ కూర్చున్నాను. ఇంతలో ఆమె రానేవచ్చింది. కాని నేను నోరు కదపకముందే, "ఏమే, అలా వున్నావేమిటి?" అని అడిగింది. నేను తడబడుతూ, "తలనొప్పిగా వుందమ్మా" అని బొంకేను.

"ఉండు, వేడి కాఫీ పట్టుకొస్తా," అంటూ ఆమె వెళ్ళిపోతూ ఉంది.

'అమ్మా, ఒక్కమాట.' ఆమె ఆగింది.

"ఏమిటే?"

"నే....ను....", అని ప్రారంభించబోతూ వుండగా, బయట ఒక రిక్షా ఆగటం కిటికిలోంచి చూశాను. అందులోంచి నా భర్త దిగుతూ ఉండటం నా కంటబడింది. ఛటుక్కునలేచి నిలబడ్డాను. ఆఖరుకు అనుకున్నంతపని అయింది. తెగతెంపులు చేసుకొనేందుకు ఆయనే ఇక్కడకు వచ్చేశారన్నమాట. అమ్మ వాకిట్లోకి వెళ్తోంది. నా శరీరమంతా చెమటలు పోసేస్తున్నాయి. దూది పింజలాగ గాలిలోకి ఎగిరిపోతున్నాను. ఒక్క క్షణం తరువాత నాకు పూర్తిగా స్పృహ తప్పిపోయింది....

మళ్ళీ తెలివి వచ్చేసరికి, నా ముఖం మీద ఎవరో చన్నీళ్ళు చల్లుతున్నారు. కాని కళ్ళు తెరవడానికి ధైర్యం లేక




పోయింది. అందుచేత కళ్ళు మూసుకునే మూలుగుతూ, తలను ఇటూ అటూ ఆడించాను. ఇంతలో.

"ఎలా వుందే ఒంట్లో? కళ్ళు తెరు. భయంలేదు," అంటూ అమ్మ నా ముఖాన్ని తువ్వాలుతో తుడుస్తోంది. నేను నెమ్మదిగా కళ్ళు తెరిచాను. అమ్మ ముసిముసి నవ్వులు నవ్వుతూ "ఏమే, దొంగభడవా, అసలు సంగతి నా దగ్గర దాస్తావటే? తల్లినిగదా నాతో అంతా చెప్పద్దూ? అల్లుడుగారొచ్చి, నువ్వు ఉత్త మనిషివి కాదని చెప్పేవరకూ నాకీ విషయమే తెలియదు" అంటోంది.

నాకంతా అయోమయంగాఉంది. అందువల్ల, ఏమీ మాట్లాడకుండా, ఆమెవంక భయంతో చూస్తూ వుండిపోయాను.

"అలా పిచ్చి చూపులు చూస్తావేమిటే? కడుపుతో ఉన్నవాళ్ళకు కళ్ళు తిరగటం మామూలే. ఇంతమాత్రాన భయపడవలసిందేమీ లేదు," అని లోపలికి వెళ్ళి, కాఫీ తెచ్చి, నా చేత త్రాగిస్తూ మళ్ళీ అంది:

"అల్లుడుగారేమన్నారో తెలుసా? నీ చేతి వంట తినటం అలవాటయిన తర్వాత తన చేతివంట తనకే నచ్చటం లేదట. అందుకే నిన్ని సాయంకాలమే ఇంటికి తీసుకువెళ్ళిపోవడానికి వచ్చారట."

నే త్రాగిన గ్లాసు బల్ల మీదఉంచి తిరిగి ఆమె చెప్పుతోంది.

"పోని ఎలాగో వచ్చారు: ఈ శుభవార్త వినిపించారు: ఈ రాత్రి ఇక్కడే భోజనంచేసి, పడుకొని రేపు ప్రొద్దున్నే వెళ్ళండి అన్నాను అలుడు గారితో- సరే నన్నారు."

నా చెవులను నేనే నమ్మలేకపోతున్నాను. చివరకు నెమ్మదిగా అడిగాను.

"మరి ఆయన....ఏరి?"

"లేడీ డాక్టరును తీసుకు రావడానికి వెళ్ళారు."

ఆ మాటలు విని, విమోచన సూచకంగా ఒక దీర్ఘమైన నిట్టూర్పు విడిచి నిశ్చింతగా కళ్ళు మూసుకున్నాను. ★